క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం

మోత్కూరు: మండలంలోని దాచారం గ్రామంలో మల్లారెడ్డి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని సర్పంచ్ అండెం రజిత సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం.ధ నమ్మ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, రైతుబంధు కోఆర్డినేటర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

వెల్లంకి సర్పంచ్‌కు సన్మానం

రామన్నపేట : దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డిని సోమవారం నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు సన్మానించారు. రామన్నపేటలో జరిగిన విద్యుత్ ప్రగతి సభలో సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుత్తా నర్సింహారెడ్డి, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గుండ్లపల్లిలో నూతనంగా నిర్మించనున్న దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సోమవారం భూమి పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, రచ్చ శ్రీని వాస్, సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, ముక్కెర్ల వెంకటేష్, శివకుమార్, రామారావు, ముక్కెర్ల అండాలు, బాలరాజు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా హోమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, ప్రతినిధులు కె.మధుసూదన్ రెడ్డి, గనగాని నర్సింహ, హన్మకొండ శ్రీను, గుండా మల్లేష్, ముప్ప వెంకట్ రెడ్డి, గుండగోని రామచంద్రు, రామనర్సింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్ : ఢిల్లీలో ఆందోళన చేస్తున్న మహిళా క్రీడాకారుల పట్ల కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ సోమవారం పట్టణ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభు త్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎండీ.పాషా, గంగదేవి సైదులు, నర్సింహ, నందీశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, ఊష య్య, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు .

రావి నారాయణరెడ్డి జయంతి

చౌటుప్పల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ రావి నారాయణరెడ్డి జయంతి వేడుకలను సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, లింగస్వామి, మహేష్, పి.లింగస్వామి, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

ఉద్యమాల ఫలితమే అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు

భూదాన్‌పోచంపల్లి : ఉద్యమాల ఫలితంగానే మున్సిపల్‌కు చెందిన 7వేల గజాల ప్రభుత్వ భూమి అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దయ్యాయని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కోర్ కమిటీ కన్వీనర్ భారత లవకుమార్, బీజేపీకి మూడో వార్డు కౌన్సిలర్ సుర్కంటి జ్యోతి రంగారెడ్డి సోమవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. శ్రీమిత్ర లేఅవుట్‌లలో ఇంకా 30వేల గజాల వరకు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని, ఆ భూమిని స్వాధీనం చేసుకునేంత వరకు పోరాడుతామని చెప్పారు.

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

భువనగిరిటౌన్ : సివిల్ సర్వీసెస్, యూపీఎస్సీ ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9న నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆన్ లైన్ దరఖాస్తులు జూన్ 6వ తేదీ నుంచి జూలై రెండవ తేదీ వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

కార్పొరేట్ కళాశాల ప్రవేశం కోసం

భువనగిరిటౌన్ : కార్పొరేట్ కళాశాల ప్రవేశం కోసం జూన్ 11వ లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నెలల పదవ తరగతి పరీక్షల లో ఉత్తీర్ణులై 7 గ్రేడ్ పైబడి లేదా సమానంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, వికలాంగుల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని వినతి

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ గ్రామ ఊర చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని కోరుతూ ఆ గ్రామ రైతులు విజయ్ కుమార్, సురేష్ వర్మలు సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. ఎఫ్‌టీఎల్ భూముల లో నిబంధనలకు విరుద్ధంగా భూముల ఎత్తు పెంచితే చెరువు విస్తీర్ణంపై తీవ్ర ప్రభావం పడడంతో పాటు సమీపంలో గల భూములు మునిగిపోయే అవకాశం ఉందని చెరువును సహజ సిద్ధంగానే ఉంచేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

పంచాయతీల్లో అందని ఆన్‌లైన్ సేవలు

- ఇంటర్నెట్ సౌకర్యం లేక వృథాగా ఉన్న కంప్యూటర్లు
- ఈ- సేవలను అందుబాటులోకి తీసుకురావాలని వేడుకోలు



దాతర్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

యాదగిరిగుట్ట రూరల్ : గ్రామీణ ప్రజలకు పంచాయతీల ద్వారానే పౌర సేవలు అందించాలని, ప్రతి చిన్న పనికి తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండొద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ- పంచాయతీ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. కానీ గ్రామ పంచాయతీలకు ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడం, సిబ్బంది కొరత తదితర కారణాలతో పంచాయతీల్లో ఆన్‌లైన్ సేవలు అందడం లేదు. దీంతో గ్రామ పంచాయతీలకు అందజేసిన కంప్యూటర్లు, ఇన్వర్టర్లు వృథాగా పడి ఉంటున్నాయి.

నెట్ సౌకర్యం లేక..

గ్రామ పంచాయతీలను ఈ-పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు గాను 22గ్రామపంచాయతీలకు టీ.ఫైబర్ కనెక్షన్, సోలార్ ఇన్వర్టర్లను అందించారు. మల్లాపురం, వంగపల్లి, పెద్దకందుకూరు చొల్లేరు మొదలైన గ్రామాలకు కంప్యూటర్లు, టేబుళ్లు, కుర్చీలు సరఫరా చేశారు. నెట్ కనెక్షన్‌లు ఇచ్చి, ఇన్వర్టర్లు పెట్టి ఆన్‌లైన్ సేవలు మాత్రం అందించలేకపోతున్నారు. కేవలం ఇంటర్‌నెట్ సదుపాయాల కనెక్షన్‌లు ఇచ్చి సేవలను గాలికి వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే గ్రామ పంచాయతీలకు నెట్ సౌకర్యం కల్పించి ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తీసుకరావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఎన్నో సేవలు.. మరెన్నో ప్రయోజనాలు..

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-పంచాయతీ క్షేత్రస్థాయిలో అమలు జరిగితే గ్రామాల్లోనే అనేక రకాల సాంకేతిక పరమైన పౌరసేవలతో పాటు గా బహుళ ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయి. ప్రధానంగా పంచాయతీకి చెందిన ఆదాయ, వ్యయాలను ఆన్‌లైన్ అప్‌డేటింగ్, జనన, మరణాల నమోదు, కంప్యూటరీకరణ ధ్రువపత్రాల అందజేత, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, ఈజీఎస్ జాబ్‌కార్డుల దరఖాస్తులు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు నేరుగా చేసుకునే వెసులుబాటు అందుబాటులోకి వస్తుంది.

ఆన్‌లైన్ సేవలు అందించాలి



"గ్రామాల్లోనే ఈ పంచాయతీ సేవలను అందించాలి. ప్రతీ పనికి మండల హెడ్ క్వాటర్‌కు వెళ్లాల్సి వస్తోంది. టీ. ఫైబర్ ద్వారా ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇచ్చారు. కంప్యూటర్‌లు ఇతర పరికరాలు సైతం సమకూర్చారు. నెట్ సౌకర్యం లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి.

– బీమగాని రాములు, సర్పంచ్, పెద్దకందుకూరు

త్వరలో ఈ - సేవలు అందిస్తాం



"గ్రామ పంచాయతీల్లో ఇంటర్‌నెట్ సేవలు త్వరలోనే అందుబాటులోకి వస్తాయి. మండలంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇచ్చాం. ప్రస్తుతం మండల కేంద్రంలో మాత్రమే ఈ - పంచాయతీ సేవలు అందిస్తున్నాం. మరి కొన్ని రోజుల్లో టీ ఫైబర్ ఇంటర్‌నెట్ సేవలు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం కొన్ని గ్రామాలకు మాత్రమే కంప్యూటర్‌లు ఇచ్చాం.

– కారం ప్రభాకర్ రెడ్డి , ఎంపీడీఓ, యాదగిరిగుట్ట

కరెంట్ కోతలు లేని రాష్ట్రంగా తెలంగాణ

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): దేశంలో కరెంటు కోతలు లేని ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఎస్ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఆలేరు నియోజక వర్గ విద్యుత్ విజయోత్సవ సభలో పాల్గొని ఆమె పాల్గొని మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో కరెంట్ సక్రమంగా ఇవ్వకపోవడంతో అనేక సమస్యలు వచ్చేవన్నారు. ఆయిల్ పెడ్ రాష్ట్ర చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే కరెంట్ రాక అంధకారం అవుతుందని హేళన చేసిన వారికి తెలంగాణ రాష్ట్రం సాధించిన విద్యుత్ ప్రగతి తగిన గుణపాఠం చెబుతుందన్నారు. మోదీ సొంత రాష్ట్రంలోనే కరెంటు కోతలు ఉన్నాయని విమర్శించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిజ్ఞ చే శారు. ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. భువనగిరి డీఈ దంతూరి శ్రీశైలమల్లిఖార్జున్ గౌడ్ అధ్యక్షతన వహించిన విద్యుత్ ప్రగతి సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనువాసరెడ్డి, పీఆర్‌ఈఈ నాగిరెడ్డి, ఆత్మకూరు (ఎం) ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, రాజపేట ఎంపీపీ బాలమణి, తుర్కపల్లి ఎంపీపీ సుశీల, తహసీల్దార్ ఎం. జయమ్మ, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఏడీ సూర్యానాయక్, ఏఈలు ప్రభాకర్‌రెడ్డి, భిక్షపతి, సాయిదీప్, సురేంద్రనాయుడు, చంద్రశేఖర్, వెంకటేశం, భరత్, శ్రీనువాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని చేనేత సహకార సంఘానికి సంబంధించిన విక్రయశాల నిర్మాణ పనుల శంకుస్థాపన ఏర్పాట్లను సోమవారం చేనేత, జౌళి శాఖ జిల్లా ఏడీ విద్యాసాగర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షుడు గడ్డం జయశంకర్, ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మవెంకటేశం, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, నాయకులు గంజి మార్కండేయ, గుర్రం వెంకటేశం, ముటుకుల్లోజు రాఘవ, పిల్లలమర్రి సాయికుమార్ పాల్గొన్నారు.

పండుగలా మారిన వ్యవసాయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : నాణ్యమైన విద్యుత్ సరఫరాతో తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారిందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం పట్టణ కేంద్రంలో నియోజకవర్గ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు, ఇప్పటి పరిస్థితులకు ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకారంలో ఉంటుందన్న వ్యక్తులకు 24గంటల సరఫరా పెద్ద గుణపాఠం అన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ట్రాన్స్‌కో డీఈ విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యాదాద్రి, నల్లగొండ జిల్లా జెడ్పీ సీఈఓలు కృష్ణారెడ్డి, ప్రేమ్‌కరణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీలు గుత్తా ఉమాదేవి, పల్లె కల్యాణి, మోహన్‌రెడ్డి, స్వామి, జెడ్పీటీసీలు, వీరమళ్ల భానుమతి, పాశం రవీందర్‌రెడ్డి, కర్నాటి వెంకటేశం, ట్రాన్స్‌కో ఏడీ శ్యామ్‌కుమార్, ఏఈ సతీష్, ఎంపీడీఓ సందీప్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్లు చింతల దామోదర్‌రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పక్కన జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి

రామన్నపేట : కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రామన్నపేట మల్లికార్జున గార్డెన్స్‌లో జరిగిన నకిరేకల్ నియోజక వర్గస్థాయి విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ తన పరిపాలన దక్షతతో విద్యుత్‌రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించారన్నారు. వ్యవసాయంతో పాటు పరిశ్రమలకు 24గంటలు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించ గలుగుతున్నారన్నారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఇప్పటికీ విద్యుత్‌కోతలు ఉన్నాయన్నారు. ఎమర్జెన్సీ సర్వీస్‌లో భాగంగా 24గంటలు ప్రజలకు సేవలు అందిస్తున్న విద్యుత్ కార్మికులు అభినందనీయమన్నారు. విజన్‌లేని నాయకులకు అధికారమిస్తే రాష్ట్రం మళ్లీ అంధకారమయమవుతుందన్నారు. రాష్ట్రంలో 28లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. అనంతరం తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతిపై డాక్యుమెంటరీని ప్రదర్శించారు. డీఈ సామల రవిప్రసాద్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీలు కన్నెబోయిన జ్యోతీబలరాం, జెల్ల ముత్తిలింగం, జెడ్పీటీసీ మాధ ధనలక్ష్మి, తరాల బలరాం మున్సిపల్ చైర్మన్లు, రాచకొండ శ్రీను, కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఏడీఈలు సీహెచ్ నరేష్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, రైతుబంధు సమితి సమన్వయకర్తలు బొక్క మాధవరెడ్డి, యానాల అశోక్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు గుత్తా నర్సింహ రెడ్డి, ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య, మెట్టు మహేందర్‌రెడ్డి, ముత్యాల సుజాత, నీల జయలక్ష్మి, స్వామి, బందెల యాదయ్య, చెరుకు సోమయ్య, ఎంపీటీసీలు మహేందర్‌రెడ్డి,జి. పారిజాత, నర్సింహ, రమేష్, ఏఈలు జె.నర్సింహ,సాయిగణేష్, రవిందర్‌రెడ్డి, చంద్రశేఖర్, గాబ్రెల్, కుమార్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



రామన్నపేట : కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జడ్జీలు



తుర్కపల్లి : మాధాపూర్‌లో మొక్కలు నాటుతున్న ఆగ్రో ఫౌండేషన్ సభ్యులు

తుర్కపల్లి: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని నోవార్టిస్ నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ డిప్యూటీ డైరెక్టర్ కంచన అన్నారు. సోమవారం మండలంలోని మాధాపూర్, ధర్మారం, రామోజీనాయక్ తండ, ముల్కలపల్లి గ్రామాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు. అనంతరం జిల్లాలో సీఎం కప్ విజేతలుగా నిలిచిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు యాట పోషమణిపెంటయ్య, శారదశంకర్, మల్లప్ప, విజయ్‌సుందర్, గోపి, గజేంద్రన్, రాజేశ్‌కన్న, విష్ణు ప్రకాశ్, ఆనంద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్ రాజ్ అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పాటిమట్ల రోడ్డుకు ఇరువైపుల ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొ క్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు లక్ష్మన్ చారి, నవీన్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

రామన్నపేట : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రామన్నపేట జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అదనపు కోర్టు జడ్జి చందన అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని సోమవారం కోర్టు ఆవరణల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏజీపీ హన్మంత్‌గౌడ్, న్యాయవాదులు జగతయ్య, అశోక్‌కుమార్, వెంకట్‌రెడ్డి, లింగయ్య, స్వామి, సూపరింటెండెంట్ గంగాభవాని, మన్సూన్‌ఖాన్, వెంకటేష్ పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరు బస్టాండ్ ఆవరణలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బస్టాండ్ ఆవరణలోని ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లను తొలగించారు. కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ అనంతుల శ్రీనివాస్, సంపూర్ణ, రామచంద్రయ్య, మత్స్యగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

'దివీస్ పరిశ్రమలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించాం'

చౌటుప్పల్ : దివీస్ పరిశ్రమలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించామని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పరిశ్రమలో పర్యావరణాన్ని కాపాడుతాం. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామంటూ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దివీస్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి హేమంత్, పెండ్యాల శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎండి.బాబాషరీఫ్, ఇంచార్జీ మేనేజర్ వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మాణిక్య నిలయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పూర్ణచందర్‌రాజు, నిర్వహకులు ఎలిమినేటి మురళి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



రామన్నపేట : బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ జ్యోతీబలరాం, ఉపాధ్యాయులు

రామన్నపేట : బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం అన్నారు. సోమవారం కక్కిరేణి గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కనకసేన, వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల: బడిబయట పిల్లలను బడిలో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో చిందం వరలక్ష్మి, కుంచాల సుశీల, పంచాయతీ కార్యదర్శి రమేష్ , సునీత, ప్రకాష్ పాల్గొన్నారు.

'బడిబాట'ను విజయవంతం చేయాలి

బొమ్మలరామారం : బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు.పాఠశాలలు ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫామ్ అందించాలన్నారు. ఈ నెల 20 న నిర్వహించనున్న విద్యా దినోత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, ఎంఈఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని రెడ్డిగూడెం రైల్వేట్రాక్ పక్కన వద్ద నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంకటశ్రీను, ఎంఏఓ పద్మజ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు మల్‌రెడ్డి వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా ఆరు కిలోల ఎచ్‌టి బీటీ-3 పత్తి విత్తనాలు బయటపడ్డాయి. అతడిని విచారించగా గుంటూరు జిల్లాలో మారాచు సురేష్ వద్ద కొనుగోలు చేశానని తెలిపాడు. నిందితుడిపై కేసు నమోదు పోలీసు స్టేషన్‌కు తరలించామన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 8న కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) జిల్లా అధ్యక్షుడు ఉప్పల ముత్యాలు అన్నారు. సోమవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు యాదగిరి, భిక్షపతి పాల్గొన్నారు.

జయప్రకాష్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి



సంతాప సభలో మాట్లాడుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించిన కాచరాజు జయప్రకాష్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు, రచయిత నందిని సిద్ధారెడ్డి అన్నారు. సోమవారం భువనగిరిలోని ఎంఎస్‌ఆర్ గార్డెన్ లో నిర్వహించిన కాచరాజు జయప్రకాష్ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో, తెలుగు భాషా రక్షణ ఉద్యమంలో కాచరాజు జయప్రకాష్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. డీసీసీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాచరాజు జయప్రకాష్ అందరివాడన్నారు. కాచరాజు జయప్రకాష్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. లోక్‌సత్తా ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి , దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, భాస్కర్, లింగా అరుణ, కళావతి, కంతం చంద్రమోహన్, రవివర్ధన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ అతహర్, సీపీఐ జిల్లా అధ్యక్షుడు గోద శ్రీరాములు, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, ఎస్ మల్లారెడ్డి, హమీద్ పాషా పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

మోటకొండూర్: మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలోని 151వ సర్వేనంబర్‌లో గల 6 ఎకరాల ప్రభుత్వ భూమిలో అర్హులకు 100గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సీపీఐ ఆలేరు మండల కార్యదర్శి చెక్క వెంకటేష్ కోరారు. గురువారం గ్రామస్తులతో కలిసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం నాగయ్య, యాదగిరి, చెక్క రజిత, రాపాక లలిత, లక్ష్మి, రేణుక, మల్లమ్మ, అండాలు, యాదగిరి పాల్గొన్నారు.

కుక్కల బెడదను అరికట్టాలని..

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటిలోని 5వ వార్డులోని బీసీ కాలనీలో వీధి కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ కాలనీకి చెందిన పలువురు యువకులు సోమవారం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. కుక్కల బెడదతో వీధుల వెంట నడిచి వెళ్లే పరిస్థితి లేదన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

వలిగొండ : పట్టణ అభివృద్ధి పనుల్లో అవినీతి జరుగుతుందని ఉపసర్పంచ్ చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉప సర్పంచ్ మత్స్యగిరి ఇంటి పన్నులు వసూళ్లు చేసుకుని, నూతన ఇంటి నిర్మాణాలకు యజమానులు వద్ద డబ్బులు వసూలు చేసి అనుమతులు ఇప్పిస్తామని పంచాయతీ కార్యాలయంలో చెల్లించకుండా సొంత అవసరాలకు వాడుకుని మాపై ఆరోపణలు చేస్తున్నాడన్నారు. నాపై చేసిన అక్రమాలను నిరూపిస్తే సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పల్లెర్ల సుధాకర్, యాదగిరి, ఖుర్షీద్ పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి



భూదాన్‌పోచంపల్లి : వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

బీబీనగర్: ఆశవర్కర్లకు కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. మండలంలోని కొండమడుగు, బీబీనగర్‌లోని పీహెచ్‌సీలలో సోమవారం నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆశవర్కర్ల సమస్యల పరిష్కారం కోసం జూన్ 15న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, ఆశా వర్కర్లు భవాని, అనిత, ఉప్పలమ్మ, సరిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: ఆశవర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశవర్కర్లతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలన్నారు. ఈ నెల 15న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ తూటి వెంకటేశం, ఆశాలు వరమ్మ, జ్యోతి, వరలక్ష్మీ, కనకమ్మ, అంజమ్మ, వనజ, సంతోష, మంజుల, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఆశ కార్యకర్తలకు నిర్వహిస్తున్న పరీక్షల పద్ధతిని రద్దు చేయాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి యాదగిరికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ ఆశ కార్యకర్తల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. వెంటనే పరీక్షల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బుగ్గ లక్ష్మయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులకు దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామంలో ఇటీవల ఈదురుగాలులతో కూడిన వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను సోమవారం తహసీల్దార్ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీల్లో కూలిన కోయ మైసమ్మదేవాలయం, చెట్లను, గ్రామంలో దెబ్బతిన్న ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. ఆయన వెంట సర్పంచ్ మేకల మమత రమేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతకింది కిరణ్, గుండు ప్రవీణ్, మేకల జనార్ధన్‌రెడ్డి, పాండు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతికార్యకర్త కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మున్సిపల్ కోర్‌కమిటీ కన్వీనర్ భారత లవకుమార్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో మున్సిపల్ వార్డు కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 4వ వార్డు సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా చెరుకు నరేశ్, ఉపాధ్యక్షుడిగా కుక్క బాలస్వామి, 5వ వార్డు కమిటీ అధ్యక్షుడిగా మెరుగు యతినందం, ఉపాధ్యక్షుడిగా కడవేరు హన్మంతు, ప్రధాన కార్యదర్శిగా గోరుగంటి రాజు, సహాయ కార్యదర్శిగా పెండెం విష్ణు, గౌరవ సలహాదారులుగా సైదుగాని రాములు, గుండేటి వెంకటేశంతో పాటు డైరెక్టర్లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, మోటె రాజు, కట్కూరి పాండు, కుక్క స్వామి, మెరుగు శశికళ, కుక్క కుమార్, ఎర్ర భిక్షపతి, గునిగంటి వెంకటేశ్, ముప్పిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీల అడ్డగింత

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామనికి చెందిన పలువురు అడ్డగూడూర్ మండలంలోని లక్ష్మీదేవి కాల్వ నుంచి హైదరాబాద్ కు ఎలాంటి అనుమతులు లేకుండా అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలను సోమవారం రాత్రి అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో సుక్క ముత్యాలు. బుర్ర నర్సింహా, లింగ స్వామి, సమ్మయ్య , సంపత్ పాల్గొన్నారు.